RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 63 | మార్చి 22 ఆదివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 63 | March 22 Sunday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఫోన్ 2

## ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలి

### అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు పెడతామన్న కేటీఆర్




హైదరాబాద్ జన సంఘర్షణ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో కనీసం అర గ్యారంటీ కూడా సరిగ్గా అమలు కావడం లేదని ఆయన ఆరోపించారు. ఈ హామీలకు పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించాలనే

➢ మిగతా 2వ పేజిలో..

## సిద్ధిపేటలో నేడు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

### రైతు భరోసా నిధులు విడుదల చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ జన సంఘర్షణ తెలంగాణ వ్యవసాయ రంగంలో నూతన అధ్యాయానికి వేదిక కానుంది సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో 62 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన అత్యాధునిక ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం (మార్చి 22న) ప్రారంభించనున్నారు. ఈ యూనిట్ ప్రారంభంతో రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు పెద్దపీట వేసినట్లవుతుంది. తొలుత గంటకు 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ప్రారంభమయ్యే ఈ మిల్లును, భవిష్యత్తులో 120 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో రికార్డు సమయంలో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కావడం విశేషం. ఈ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా నర్మెట్టలో భారీ ఎత్తున 'రైతు మహోత్సవ మేళా'ను నిర్వహిస్తున్నారు. ఈ వేదిక నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్ల రైతు

➢ మిగతా 2వ పేజిలో..

## భారీగా తగ్గిన పసిడి, వెండి ధరలు

### కొనుగోలుదారులకు ఊరట



బొంబాయి జన సంఘర్షణ అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో దేశీయంగా బంగారం ధరలు భారీగా పతనమయ్యాయి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు శనివారం ఒక్కసారిగా దిగిరావడంతో వినియోగదారులకు కొంత ఉపశమనం లభించింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ గణాంకాల ప్రకారం, నిన్నటితో పోలిస్తే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై 2,940 రూపాయలు తగ్గగా,

➢ మిగతా 2వ పేజిలో..

## మేం శ్రమిస్తే శిలాఫలకాలు మీవా..?

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీష్ రావు ధ్వజమెత్తారు



సిద్ధిపేట జన సంఘర్షణ సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆదివారం ముఖ్యమంత్రి సిద్ధిపేట పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రారంభించబోయే అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది కాదని, అవన్నీ బీఆర్ఎస్ హయాంలో తాము నిర్మించినవేనని స్పష్టం చేశారు. నర్మెట్టలో 300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని 2021లోనే తాము ప్రారంభించామని, కాళేశ్వరం నీటి ఆధారంగానే ఈ ప్రాజెక్టు పూర్తయిందని తెలిపారు. ఒకప్పుడు కాళేశ్వరాన్ని 'కూలేశ్వరం' అని విమర్శించిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు అదే ప్రాజెక్టు ఫలాలను ఏ ముఖం పెట్టుకుని ప్రారంభిస్తున్నారని ప్రశ్నించారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి వంటివన్నీ తన హయాంలోనే మంజూరై పూర్తయ్యాయని, శ్రమ తమదైతే శిలాఫలకాలు కాంగ్రెస్ ప్రభుత్వం వేసుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. సిద్ధిపేట నియోజకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ఆయన ఎండగట్టారు. గతంలో మంజూరైన సుమారు 1071 కోట్ల రూపాయల విలువైన పనులను రేవంత్ ప్రభుత్వం అర్ధాంతరంగా రద్దు చేసిందని, అందులో కొన్నింటిని కొడంగల్‌కు తరలించడం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తికి తగదని హరీష్ రావు హితవు పలికారు. వెటర్నరీ కాలేజీ, రంగనాయకసాగర్ టూరిజం వంటి ప్రాజెక్టులను రద్దు చేసి సిద్ధిపేట ప్రజలకు ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీ విషయంలో

➢ మిగతా 2వ పేజిలో..

## మారుతున్న యుద్ధరీతులు

### దేశ రక్షణలో యువత భాగస్వామ్యం అవసరం - రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ జన సంఘర్షణ నేటి కాలంలో యుద్ధం అంటే కేవలం సరిహద్దులకే పరిమితం కాదని, అది అనేక రూపాల్లో విస్తరించిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లోని సైనిక పాఠశాల ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వర్చువల్‌గా పాల్గొన్న ఆయన, మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ రక్షణ కోసం యువత నడుం బిగించాలని, క్రమశిక్షణ మరియు మానసిక దృఢత్వంతో సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

➢ మిగతా 2వ పేజిలో..

## వాణిజ్య గ్యాస్ కొరత తీర్చేందుకు కేంద్రం కీలక నిర్ణయం

### 20 శాతం అదనపు సరఫరాకు గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ జన సంఘర్షణ దేశవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య గ్యాస్ కొరతను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది.

➢ మిగతా 2వ పేజిలో..



## ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట

### 62 ఏళ్లకు పెరిగిన పదవీ విరమణ వయసు

అమరావతి జన సంఘర్షణ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలు మరియు గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న పదవీ విరమణ వయసు పెంపు అంశంపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును 60 ఏళ్ల నుండి 62 ఏళ్లకు పెంచుతూ మంత్రుల బృందం కీలక నిర్ణయాన్ని వెలువరించింది. శనివారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, నారాయణ పాల్గొని ఈ ప్రతిపాదనకు పచ్చజెండా ఊపారు.

# సిద్దిపేటలో నేడు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

**మొదటిపేజీ తరువాయి..** భరోసా నిధులను ముఖ్యమంత్రి నేరుగా జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి మొత్తం రూ.9,000 కోట్ల నిధులను పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సహా పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు. సీఎం రాక సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ రైతు మేళాలో వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, చేనేత తదితర శాఖలకు సంబంధించి సుమారు 150 స్టాళ్లను ఏర్పాటు చేశారు. పది జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రదర్శనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా సోలార్ టెక్నాలజీతో ఫోన్ యాప్ ద్వారా పొలానికి నీరు అందించే 'ఆటోపామ్' పద్ధతి, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన నూతన వంగడాలు, మరియు చిన్న రైతులకు లాభదాయకమైన 'సమీకృత వ్యవసాయ విధానం'పై ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సంప్రదాయ పంటల నుంచి లాభసాటి పంటల వైపు రైతులను మళ్లించడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశం.

# ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలి

**మొదటిపేజీ తరువాయి..** అసెంబ్లీలో తాము 'ప్రైవేట్ మెంబర్ బిల్లు'ను ప్రవేశపెట్టబోతున్నట్లు ప్రకటించారు. ఈ విషయమై త్వరలోనే అసెంబ్లీ స్పీకర్‌తో పాటు శాసనమండలి చైర్మన్‌ను కూడా కలవనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా హామీల అమలులో స్పష్టత లేదని, అందుకే ఈ బిల్లు ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరుతూ అన్ని రాజకీయ పార్టీలకు లేఖలు రాయనున్నట్లు తెలిపారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా ఇలాంటి ప్రైవేట్ మెంబర్ బిల్లులు వచ్చిన చరిత్ర ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం నిజంగా ప్రజల పట్ల చిత్తశుద్ధితో ఉంటే ఈ బిల్లుకు మద్దతు తెలపాలని ఆయన సవాల్ విసిరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారన్న ఆరు గ్యారంటీల ఫైల్ అసలు ఎక్కడ ఉందో ఎవరికీ తెలియడం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆ ఫైల్ ఢిల్లీ ప్రయాణంలో పోయిందా లేక ప్రమాదవశాత్తు కాలిపోయిందా అని నిలదీశారు. గవర్నర్ ప్రసంగంలో సైతం హామీల అమలు గురించి చెప్పించిన ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలను వంచిస్తోందని మండిపడ్డారు. ఈ ప్రైవేట్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని, ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# వాణిజ్య గ్యాస్ కొరత తీర్చేందుకు కేంద్రం కీలక నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు వాణిజ్య ఎల్‌పీజీ కేటాయింపుల్లో అదనంగా 20 శాతం పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ తాజా పెంపుతో సంక్షోభానికి ముందున్న కేటాయింపులతో పోలిస్తే సరఫరా 50 శాతానికి చేరుకోనుంది. పెట్రోలియం శాఖ కార్యదర్శి ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు అధికారిక లేఖలు రాశారు. ఈ అదనపు సరఫరా మార్చి 23 నుంచి అందుబాటులోకి రానుంది. ఈ పెంచిన కోటాలో ప్రధానంగా హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రం స్పష్టం చేసింది. అయితే, చమురు కంపెనీల వద్ద ఇప్పటికే రిజిస్టర్ అయిన సంస్థలు లేదా పైపు ద్వారా గ్యాస్ పంపిణీ (ౠచీ+) కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఈ వెసులుబాటు వర్తిస్తుంది. కేవలం వాణిజ్య అవసరాలకే కాకుండా, వలస కూలీల సౌకర్యార్థం ఐదు కిలోల చిన్న గ్యాస్ సిలిండర్లను కూడా అందుబాటులో ఉంచాలని సూచించింది. గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టకుండా మరియు దుర్వినియోగం కాకుండా కఠినమైన నిఘా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

# భారీగా తగ్గిన పసిడి, వెండి ధరలు

**మొదటిపేజీ తరువాయి..** ప్రస్తుతం ఇది 1,45,970 రూపాయల వద్ద కొనసాగుతోంది. అదేవిధంగా, ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై 2,750 రూపాయలు తగ్గి, 1,33,800 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే ఈ స్థాయిలో ధరలు తగ్గడం గమనార్హం. బంగారంతో పాటే వెండి ధరలు కూడా భారీగా పడిపోయాయి. నిన్న కిలో వెండి ధర 2,60,000 రూపాయలుగా ఉండగా, ఈరోజు ఏకంగా 10 వేల రూపాయలు తగ్గడంతో ప్రస్తుతం 2,50,000 రూపాయల వద్ద స్థిరపడింది. అలాగే 100 గ్రాముల వెండిపై వెయ్యి రూపాయలు తగ్గి, 25,000 రూపాయల వద్ద విక్రయాలు జరుగుతున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిస్థితులు మరియు మార్కెట్ ఒడిదుడుకుల కారణంగానే విలువైన లోహాల ధరల్లో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# మారుతున్న యుద్ధరీతులు

**మొదటిపేజీ తరువాయి..** జాతీయ భద్రత అనేది ఇప్పుడు కేవలం సైనిక బలగాలకే పరిమితం కాలేదని, ఆర్థిక, డిజిటల్, ఇంధన మరియు ఆహార భద్రతలు కూడా అందులో అంతర్భాగమయ్యాయని రాజ్‌నాథ్ వివరించారు. ఈ రంగాల ద్వారా ఒక దేశాన్ని మరో దేశం బలహీనపరిచే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. అందుకే ప్రతి పౌరుడు దేశ రక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాయుధ దళాలను మరింత బలోపేతం చేసేందుకు అధునాతన స్వదేశీ ఆయుధ సంపత్తిని, సాంకేతిక పరిజ్ఞానాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చుతోందని ఆయన వెల్లడించారు.

యువతను దేశ రక్షణ రంగం వైపు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (చీజజ) ప్రవేశాల సామర్థ్యాన్ని గతంలో ఉన్న 17 లక్షల నుండి 20 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. అలాగే, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (ౠౠ) పద్ధతిలో దేశవ్యాప్తంగా 100 కొత్త సైనిక పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా సైనిక పాఠశాలల్లో బాలికల ప్రవేశాలు పెరగడం చారిత్రాత్మకమని, ఇది దేశంలోని 'నారీ శక్తి'కి నిదర్శనమని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో వీరు దేశానికి సమర్థవంతమైన నాయకులుగా ఎదుగుతారని ఆయన ఆకాంక్షించారు.

# మేం శ్రమిస్తే శిలాఫలకాలు మీవా..?

**మొదటిపేజీ తరువాయి..** దేవుళ్లపై ఒట్టు వేసి రైతులను వంచించారని, సిద్దిపేట జిల్లాలో వేల మంది రైతులకు ఇంకా రుణమాఫీ అందలేదని విమర్శించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తాము అసెంబ్లీలో ఒత్తిడి తెచ్చినందుకే ప్రభుత్వం దిగివచ్చిందని, అయితే అప్పటికే ఆలస్యం కావడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుని నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు మాని, రద్దు చేసిన నిధులను వెంటనే పునరుద్ధరించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట

**మొదటిపేజీ తరువాయి..** గత ప్రభుత్వం ఈ అంశాన్ని పక్కన పెట్టినప్పటికీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ వయసు సడలింపుకు మొగ్గు చూపింది. ప్రభుత్వ తాజా నిర్ణయంపై ఏపీ ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల పట్ల సానుకూల వైఖరి ప్రదర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు మంత్రుల బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ నిర్ణయంతో ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వేలమంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉద్యోగ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తమ సర్వీసు కాలాన్ని మరో రెండేళ్లు పొడిగించినందుకు ఉద్యోగులు కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఫోన్

**న్యూఢిల్లీ, మార్చి21 :** ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌కు ఈద్, నౌరూజ్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ కాలం పశ్చిమ ఆసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకువస్తుందని ఆశాభావం మోడీ వ్యక్తం చేశారు. ఇరాన్ నాయకుడితో జరిపిన ఫోన్ సంభాషణలో మోడీ ఇరాన్‌లో కీలక మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను ఖండించారు. ఈ దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులకు అంతరాయం కలిగిస్తాయని నొక్కి చెప్పారు. నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించడం, షిప్పింగ్ మార్గాలు తెరిచి సురక్షితంగా ఉండేలా చూడాలని దాని ప్రాముఖ్యతను మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ మేరకు మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## మక్కజొన్నను మద్దతు ధరలకు కొనాలి

### రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

**గుంటూరు, మార్చి21 :** మొక్కజొన్న పంటను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతుల వద్ద నుండి కొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి, ఆంధప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం కొలనుకొండ జాతీయ రహదారి వద్ద శనివారం ఆంధప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొక్కజొన్న పండించిన రైతులు సరైన మద్దతు రాక తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన మొక్కజొన్న పంట నేలకొరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో రైతాంగం వద్ద మొక్కజొన్న పంటను తక్కువ ధరకు కొనేందుకు ప్రైవేట్ వ్యాపారస్తులు చూస్తున్నారని అన్నారు. మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, క్వింటా 2400 రూపాయలకు మొక్కజొన్న కొనుగోలు చేయాలని ఆంధప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, నాయకులు బలరాం, దొంతి రెడ్డి వెంకటరెడ్డి, ఎం నాగమల్లేశ్వరరావు, పంచకర్ల రంగారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాకినాడ పోర్టులో చౌకబియ్యం పట్టివేత

### విదేశాలకు తరలిస్తుండగా అధికారుల దాడి

**కాకినాడ, మార్చి21 :** విదేశాలకు ఎగుమతి చేసేందుకు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని కాకినాడ యాంకరేజ్ పోర్టులో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాకినాడ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి.. మొత్తం 5 లారీల్లోని 140 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశారు. ఈ బియ్యం విలువ రూ.65 లక్షలు ఉంటుందని అంచనా. అయితే ఎవరు వీటిని సరఫరా చేస్తున్నది తెలియాల్సి ఉంది. గతంలో పేర్నినాని తరలించిన బియ్యం వ్యవహారం సద్దు మనగక ముందే మరోమారు పెద్ద ఎత్తున బియ్యం పట్టుబడడం విశేషం.

## కోతుల దాడిలో వృద్ధురాలు మృతి

**కాకినాడ, మార్చి21 :** కోతుల మూక దాడిలో ఓ వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటన కాకినాడ జిల్లాలోని ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెంలో చోటు చేసుకుంది. గ్రామ శివారులో జీడిమామిడి తోటను ఆనుకుని ఉన్న ఇంట్లో దానబోయిన చిన్నబుల్లి (68) నివాసం ఉంటున్నారు. గేదెకు నీరు పెట్టేందుకు వెళ్లగా అక్కడ ఉన్న కోతులు ఒక్కసారిగా దాడి చేశాయి. 20కి పైగా కోతులు ఒక్కసారిగా మీదపడి దాడి చేయడంతో తప్పించుకునే వీలు లేకుండా పోయింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆమె.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. చిన్నబుల్లి తనకు ఉన్న 3 ఎకరాల తోటలో తన కుమార్తె కుటుంబంతో కలిసి అక్కడే నివాసం ఉంటోంది. ఈ ప్రాంతంలో కోతుల దాడిలో గాయపడిన ఘటనలు చాలా జరిగాయని.. అయితే ప్రాణాలు కోల్పోవడం ఇదే మొదటిసారని గ్రామస్థులు వాపోయారు.

## దేశంలో అతిపెద్ద చొరబాటుదారుడు మోదీయే

### ఈద్ ర్యాలీలో మమత బెనర్జీ వ్యాఖ్యలు

**కోల్‌కతా, మార్చి21 :** దేశంలో అతిపెద్ద చొరబాటుదారుడు ప్రధాని మోదీయే అని విమర్శించారు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ. బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో శనివారం జరిగిన ఈద్ ర్యాలీలో మమత పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మోదీపై, బీజేపీపై విమర్శలు గుప్పించారు. 'దేశంలో అతిపెద్ద చొరబాటుదారుడు మోదీ. బెంగాల్‌ను ఎవరు లక్ష్యంగా చేసుకుంటారో వారు నరకానికి వెళ్తారు. బీజేపీని రాష్ట్రంలోకి రాకుండా చూస్తాం. మోదీ నుంచి, బీజేపీ నుంచి దేశాన్ని, బెంగాల్‌ను కాపాడటమే టీఎంసీ ప్రాథమిక కర్తవ్యం. బెంగాల్ మత సామరస్యాన్ని కాపాడుతాం. సర్ ద్వారా ప్రజల ఓటు హక్కుల్ని కాలరాసింది బీజేపీ. సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటాం. బీజేపీ అంటే గూండాలు, దొంగల పార్టీ. మీ ఓటు హక్కును మోదీ తీసుకోకుండా చూస్తా. ప్రజాస్వామ్యాన్ని, ప్రతి పౌరుడి హక్కుల్ని కాపాడేందుకు పోరాడుదాం. కొందరు ప్రజల ఓట్లు సర్ పేరుతో తీసేశారు. నేను దీనికోసం కోల్‌కతా నుంచి ఢిల్లీ వరకు, హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు దాకా వెళ్లా. ప్రజల హక్కులకు రక్షణ దొరుకుతుందనుకుంటున్నా. బెంగాల్‌లోని అన్ని కులాలు, వర్గాల ప్రజలకు అండగా ఉంటా' అని మమత వ్యాఖ్యానించారు. అయితే, మమత వ్యాఖ్యలపై బెంగాల్ బీజేపీ నేతలు మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే నిరాశ, భయంతో మమత ఇలా ప్రధానిపై విమర్శలు చేస్తున్నారని బీజేపీ నేత శిశిర్ బజోరియా అన్నారు. మమత ఉపయోగించిన భాష సరికాదన్నారు. ప్రధాని మోదీని చొరబాటుదారుడు అని ఎవరు అన్నా వారికి రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగే అర్హత లేదని విమర్శించారు. ఇక, బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడుతాయి.

## బస్సు ఎక్కుతుండగా ప్రమాదం

### మహిళ కలుపై నుంచి వెళ్లిన బస్సు

**యాదగిరిగుట్ట, మార్చి21 :** హైదరాబాద్‌లోని నార్సింగ్‌కు చెందిన అనిత తన కుటుంబ సభ్యులతో కలిసి యాదగిరిగుట్టకు వచ్చింది. ఆమె తన కుటుంబ సభ్యులతో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుంది. దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో అనిత కొండపై ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా.. సడెన్‌గా ఆర్టీసీ బస్సు కదిలింది. ఈ క్రమంలో అనిత కిందపడటంతో బస్సు ఆమె కాలు మీదుగా వెళ్లింది. దీంతో అనిత కాలుకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఆమెను వెంటనే యాదాద్రి టెంపుల్ సిబ్బంది హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు.

## పాడితోనే సిరిసంపదలు: మంత్రి


**విజయనగరం, మార్చి21 :** పాడిని నమ్ముకుంటేనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని దేవుపల్లి గ్రామంలో ఎఎంసి చైర్మన్ పి.వి.వి.గోపాలరాజు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం కత్రిమ లేగదూడల ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుగ్రాసం పెంచే రైతులకు తన వంతుగా 25వేలు రూపాయలు ప్రోత్సాహం అందిస్తానని ప్రకటించారు. గొల్లుపాలెంలో జనరిక్ మందుల షాపు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ కోరాడ కష్ణ, పశుసంవర్ధక శాఖా జెడి దామోదర్, వ్యవసాయ శాఖ ఎడి నిర్మలజ్యోతి, టిడిపి మండల అధ్యక్షులు రాపాక అచ్చెం నాయుడు పాల్గొన్నారు.

## తల్లి, చెల్లికి ఆస్తిలో అన్యాయం చేయడమేమిటి

### వైఎస్ జగన్‌ను ప్రశ్నించిన మాజీ మంత్రి పీతల

**అమరావతి, మార్చి21 :** మహిళా లోకాన్ని, ఆస్తి హక్కును అవమానపరిచేలా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరించడం అత్యంత హేయమైన చర్య అని మాజీ మంత్రి, ఎపిడబ్ల్యూసిఎఫ్‌సి ఛైర్‌పర్సన్ పీతల సుజాత విమర్శించారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు.

# నేడు రైతు భరోసా నిధులు విడుదల!



జన సంఘర్షణ డెస్క్ : హైదరాబాద్: మార్చి 21

తెలంగాణ అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నా రైతు భరోసా డబ్బులు రేపు జమ కానున్నాయి. యాసంగి, సీజన్ ప్రారంభం నుంచి పెట్టుబడి సహాయం కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 22 నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో జిల్లాలోని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సాగు పెట్టుబడి కోసం రైతులు ఇబ్బంది పడకుండా ఉండాలని,ేంపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిర్ణయించారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వేదికగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో సీఎం స్వయంగా బటన్ నొక్కి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ నిధుల విడుదలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్ర ఖజానాపై భారం పడకుండా, అదే సమయంలో రైతు లకు సకాలంలో సాయం అందేలా ప్రభుత్వం ఒక పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే మొత్తం నిధులను ఒకేసారి కాకుండా మూడు విడతల్లో పంపిణీ చేయాలని నిర్ణయించారు. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే ఈ నగదు జమ కానుంది. తొలి విడతలో భాగంగా దాదాపు 70 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఒక ఎకరం వరకు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతుల ఖాతాల్లోకి ఈ నెల 22న రూ.3,590 కోట్లు చేరనున్నాయి. ఈ విడత పూర్తయిన సరిగ్గా 20 రోజుల తర్వాత రెండో విడత నిధులు విడుదల చేస్తారు. రెండో దశలో సుమారు రూ.2,650 కోట్లను పంపిణీ చేయాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనివల్ల ఎక్కువ భూమి ఉన్న రైతులకు కూడా ఆర్థిక తోడ్పాటు అందనుంది.ఇక ఏప్రిల్ నెలాఖరు నాటికి మూడో విడత నిధులను కూడా ఇచ్చేసి, ఈ సీజన్ రైతు భరోసా ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేయనుంది. మొత్తంగా మూడు విడతల్లో కలిపి సుమారు రూ.9,000 కోట్లు రైతుల చేతికి అందనున్నాయి. గతంలో నిధుల విడుదల ఆలస్యమవడంతో రైతులు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని... ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఏప్రిల్ లోపే పంపిణీ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతుకు టుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# బడ్జెట్లో జర్నలిస్టుల ప్రస్తావనే లేదు

- అక్రెడిటేషన్స్, హెల్త్ కార్డులు..
- ఇండ్ల స్థలాలపై నిర్లక్ష్యం
- అసంతృప్తి వ్యక్తం చేసిన టీడబ్ల్యూజేఫ్

జన సంఘర్షణ డెస్క్: హైదరాబాద్, మార్చి 21

బడ్జెట్ జర్నలిస్టుల అంశాలపై ఎలాంటి ప్రస్తావన లేక పోవడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) యాక్టింగ్ ప్రెసిడెంట్ పి.రాంచందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య తప్పుబట్టారు. ది. సమాచార శాఖను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, మీడియా అకాడమీపై కూడా ఎలాంటి ప్రకటన చేయకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. బడ్జెట్లో నిధుల కేటాయింపు లేకుండా జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఇండ్ల స్థలాల కేటాయింపుపై కూడా ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని, కనీసం అక్రిడిటేషన్స్ కూడా మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా అక్రిడిటేషన్ గడువును పొడిగిస్తున్నారని, ఇది జర్నలిస్టులకు ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా డిజిటల్ హెల్త్ కార్డులు టీడబ్ల్యూజేఎఫ్ ఇవ్వాలని పలుమార్లు కోరినా స్పందన లేకపోవడం బాధాకరమని తెలిపారు. ఉత్తమ జర్నలిస్టు అవార్డుల ప్రస్తావన కూడా లేకపోవడం, మహిళా జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించడం నిరాశ కలిగించిందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్న మీడియాపై నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఫ్యూచర్ సిటీలో ఇండ్ల స్థలాల కేటాయింపుపై సీఎం ఇచ్చిన హామీని కూడా ప్రస్తావించకపోవడం ఆవేదనకు కారణమైందన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# విద్యా రంగానికి మొండి చేయి చూపిన రాష్ట్ర బడ్జెట్

- పీడీఎస్‌యూ నేత గణేష్ విమర్శ

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు ప్రతినిధి :(జన సంఘర్షణ )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో విద్యా రంగానికి తగినన్ని నిధులు కేటాయించకపోవడం విద్యారంగానికి మొండి చేయి చూపినట్టేనని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా నాయకుడు గణేష్ తీవ్రంగా విమర్శించారు. ఈ రోజు శనివారం ఇల్లందు ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత బడ్జెట్‌లో విద్యా రంగానికి సరిపడా నిధులు లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థ కుంటుబడి పోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికీ టీచర్లు, హాస్టల్ వర్కర్లు, విద్యార్థులకు సంబంధించిన కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలు పెండింగ్‌లోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అనేక పాఠశాలలకు సొంత భవనాలు లేకపోవడం, విద్యార్థులకు అవసరమైన లైబ్రరీలు లేకపోవడం, ప్లే స్కూల్‌లకు సరిపడా ఆట వస్తువులు కూడా అందుబాటులో లేవని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిధులతోనే "బ్రేక్‌ఫాస్ట్" వంటి పథకాలు అమలు చేయడం ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యా రంగానికి అధిక నిధులు



కేటాయించి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాలలకు శాశ్వత భవనాలు, లైబ్రరీ గదులు ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోక్షిత్ సాయి, లక్ష్మీ నర్సింహా, ఆయుష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

- అఖిల భారత రైతు కూలి సంఘం డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు ప్రతినిధి :(జన సంఘర్షణ)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలంలో అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకెఎంఎస్) మండల కమిటీ సమావేశం ఈరోజు ఇల్లందు ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో పండించిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో దళారీ వ్యవస్థను పూర్తిగా అరికట్టాలని, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
అలాగే ఎటువంటి షరతులు లేకుండా పండిన పంటను భారత పత్తి సంస్థ ద్వారా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అంటూ చెప్పుకుంటూ ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ రంగానికి ప్రోత్సాహం ఇస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల అధ్యక్షులు కామ్రేడ్ కల్తీ సీతారాములు, మండల కార్యదర్శి కామ్రేడ్ మూడు మాలు, అలాగే మండల నాయకులు కృష్ణ, కోటయ్య, చిన్నస్వామి, వెంకట నరసయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, తులసి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కార్యకర్తకు ఆర్థిక సహాయం..

బీర్కూరు:మార్చ్ 21 (జనసంఘర్షణ)



అన్నారంలో అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ కార్యకర్తకు డిసిసిబి పోచారం భాస్కర్ రెడ్డి ఆర్థిక సహాయం 10000 రూపాయలను అందించారు. గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ పెద్దలు అందరూ కలిసి ఐదువేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కార్యకర్త నాయకులు మునిగి శ్రీనివాస్ రెడ్డి, మునిగే ప్రతాప్ రెడ్డి, గోపాల్ రెడ్డి, దోసాయి వెంకన్న, దెగ్లూర్ అంజన్న, దోసాయి విట్టల్, బురిగారి దుర్గయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డివిజన్‌లోని సీనియర్ మైనారిటీ మోర్చా నాయకులకు, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు ...

- గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

హైదరాబాద్ సిటిబ్యూరో/మార్చ్ 20 (జనసంఘర్షణ )



ఉపవాస దీక్షలు పూర్తి చేసుకొని శనివారం రంజాన్ పండుగను జరుకున్న డివిజన్ ముస్లిం సోదరులకు, మహిళలకు గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పండుగను కులమతాలకు అతీతంగా డివిజన్ ప్రజలు జరుపుకోవడం అనేది "గంగా జమున తహేజీబ్" కు నిదర్శనం అని మాజీ కార్పొరేటర్ అన్నారు. డివిజన్ మైనారిటి మోర్చ సీనియర్ నాయకులు మొహమ్మద్ మహమూద్, రహమాత్ అలి లను శాలువాతో సన్మానించి వారికి వారి కుటుంబసభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, పీ.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్, రాజు, సురేష్ రాజు, ఆనంద్ రావు, నర్సింహ, సాయి కుమార్, నీరజ్, జ్ఞానేశ్వర్, సాయి గౌడ్, శేషి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో హనుమాన్ దీక్ష..

మార్చ్ 21( జన సంఘర్షణ)



పీఠాధిపతులు దుర్గా ప్రసాద్ స్వామిజి ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి దీక్ష స్వాముల సామూహిక మహా మండలపూజ, అష్టోత్తర శతకుండాత్మక (108) సుందరకాండ పారాయణ సహిత 162వ హనుమాన్ మహాయజ్ఞంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. పోచారం శంభు రెడ్డి - ప్రేమల దంపతులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ ఆంజనేయస్వామి దీక్ష స్వాముల సామూహిక మహా మండలపూజలో పాల్గొన్న బాన్సువాడ పట్టణ, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు.

# ఓంకారం నుండే లోకం ఉద్భవించింది..

బీర్కూరు: మార్చ్21 (జనసంఘర్షణ)



ఓంకారం నుండే లోకం ఉద్భవించిందని కేశవ్ మహారాజ్ తెలిపారు. జుక్కల్ గోవింద్ మఠం కేశవ్ మహారాజ్ శనివారం రోజు భిక్షటన కార్యక్రమంలో భాగంగా బీర్కూర్ శ్రీ కోదండ రామాలయం చేరుకున్నారు. ఆయనకు మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు సాధర స్వాగతం పలికారు. భక్తులచే రెండు దోసిల్ల బియ్యం బిక్షగా స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి ప్రవచనం ఇచ్చారు. హరి తత్వం, శివ తత్వం, శక్తి తత్వం నుండి ఓంకారం వచ్చిందని, ఓంకారం నుండే లోకం ఉగాది రోజున ఉద్భవించిందని ఉగాది రోజున నూతన సంవత్సరంగా కొలుస్తామని తెలిపారు. పరిపూర్ణమైనది రామావతారమని ప్రతి ఒక్కరు రామ తత్వం అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు శేష పంతులు, అనంత్ పంతులు, ప్రసాద్ పంతులు కమిటీ సభ్యులు కొల్లి గాంధీ, మేకల విట్టల్, కందుకుర్తి సంతోష్, అవారి గంగారాం, అనిల్ గుప్త,కొట్టూరి ఆంజనేయులు, పెండ్యాల శ్రీకాంత్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్దుర్కిలో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

బోధన్ : మార్చి 21 జన సంఘర్షణ




బోధన్ మండలం కల్దుర్కిలో నాఫెడ్, స్థానిక సొసైటీ ఆధ్వర్యంలో శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. శనగ దిగుబడిని ఎకరాకు 7.5 క్వింటాళ్ల నుంచి 10 క్వింటాళ్లకు పెంచాలని, కౌలునామా విధానం ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ గంగ శంకర్, ఏఎంసీ చైర్మన్ చీల శంకర్, సర్పంచ్ నరేందర్, ప్రకాష్ పటేల్, కార్యదర్శి శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర





భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి.:(జన సంఘర్షణ )
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ..ముస్లిం సోదరులు అల్లాహ్ కృపతో సంవత్సరమంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. వారి మాటల ద్వారా ముస్లిం సోదరులపై ఉన్న అభిమానాన్ని వ్యక్తం చేశారు. అలాగే చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర మాట్లాడుతూ, నెల రోజుల పాటు పవిత్రంగా ఉపవాసాలు పూర్తి చేసుకుని జరుపుకునే ఈ రంజాన్ పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ పెండెల రాజు, కౌన్సిలర్లు సైదా మియా, అజ్మీర వంశీ, మహమ్మద్ కుష్బూ, మున్న, చిల్లా విజయభారతి, శ్రీనివాస్, రాధా, కమల్ కోరి, గోపగాని రాజు గౌడ్, రేఖ, స్వరూప, రవిశంకర్, గండె పద్మ, సదానందం, మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మీ, ఈశ్వర్, రంప రమ్య, జాన్సన్, నీరుడు ఉపేంద్ర, సోనీ బాయ్, కోరి వుల్లింగ, విజయలక్ష్మి, సతీష్, మహమ్మద్ జాఫర్, కిరణ్, నీలాపు రమేష్, చెనిగరపు శృతి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మునిసిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావు, మాజీ వైస్ చైర్మన్ పులిగల్ల మాధవరావు, టౌన్ ప్రెసిడెంట్ దొడ్డ డానియల్, జనరల్ సెక్రటరీ మొహమ్మద్ జాఫర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, జివి భద్రం, సయ్యద్ మహబూబ్, తులసి రామ్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

# ఇల్లందులో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్





భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి:( జన సంఘర్షణ )
ఇల్లందు పట్టణంలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సామూహిక ప్రార్థనలు నిర్వహించే ఈద్గా వద్ద ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు, ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ పార్టీ నాయకులతో కలిసి ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ..నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటించి శాంతి, సహనం, లౌకిక తత్వాన్ని కాపాడుతూ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకతీతంగా, పేద ధనిక తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఈ పర్వదినాన్ని జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, దిండిగాల రాజేందర్, పార్టీ శ్రేణులు భారత రాష్ట్ర సమితి కుటుంబానికి చెందిన ముస్లిం నాయకులు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, జి.ఎస్.కె చాంద్ పాషా, మీర్జా బేగ్, పాషా తదితరుల స్వగృహాలకు వెళ్లి వారిని, వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలుసుకుని పాయసం సేవించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ వేళ తమ స్వగృహాలకు వచ్చి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌పై పార్టీ నాయకులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హచ్చు (హర్ష నాయక్)

ఖమ్మం సింగరేణి ప్రతినిధి:( జన సంఘర్షణ)
పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హచ్చు (హర్ష నాయక్) ముస్లిం సోదరీ, సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రంజాన్ మాసం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రంజాన్ మాసం అనేది త్యాగం, నియమం, సహనం, సేవాభావం వంటి మహత్తర విలువలను ప్రతిబింబించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు పాటించే ఉపవాస దీక్షలు కేవలం ఆహార నియంత్రణ మాత్రమే కాకుండా, మనసును, ఆత్మను శుద్ధి చేసుకునే గొప్ప సాధనమని అభివర్ణించారు. అలాగే సమాజంలో పరస్పర ప్రేమ, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే దిశగా రంజాన్ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, దానం చేయడం వంటి సత్కార్యాలు ఈ పవిత్ర మాసంలో మరింత ప్రాధాన్యం సంతరించుకుంటాయని అన్నారు. దేశంలో సామరస్య వాతావరణం నెలకొల్పడంలో ముస్లిం సోదరుల పాత్ర విశేషమని, అందరూ కలిసికట్టుగా శాంతి, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యాలను నింపాలని కోరుతూ మరోసారి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.




# ముధోల్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

ముధోల్, మార్చ్21 (జన సంఘర్షణ)



ముధోల్ మండలంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఈదుల్ ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా ఆచరించారు. రంజాన్ పండుగ ప్రాముఖ్యతను గురించి మత గురువులు వివరించారు. కఠోర ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం రంజాన్ వేడుక మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. మహ్మద్ ప్రవక్త బోధించిన అంశాలను మతపెద్దలు ఉపదేశించారు. ప్రత్యేక వస్త్రధారణ, సంప్రదాయ దుస్తులతో ముస్లిం సోదరులు సందడి చేశారు. ఈ సందర్భంగా ఈద్గా, మసీదు, పెద్దల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం వయస్సు, కుల, మత తారతమ్యం లేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందు బంధువులు వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆధ్వర్యంలో ఈద్గా, మసీద్‌ల వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# నిరుపయోగంగా ఉన్న స్మశాన వాటిక పట్టించుకోని అధికారులు

పోతంగల్/ మార్చి 21/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని కారేగాం గ్రామంలో నిరుపయోగంగా ఉన్న స్మశాన వాటిక పట్టించుకోని అధికారులు స్మశానవాటికకు వచ్చినటువంటి వారు నీళ్లు లేక నాన్న అవస్థలు ఎదుర్కొంటున్నారు. కొన్ని నెలలుగా స్మశానవాటికలో బోర్ నడవకపోవడం పట్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే బోరు యొక్క మరమ్మతులు చేయించాలని గ్రామ ప్రజలు విన్నవించుకుంటున్నారు. స్మశానానికి రావాలంటేనే పిచ్చి పొదలు గడ్డి మొలిచి అందులో కాళ్లకు ఏమి గుచ్చుకున్న ఏర్పడకుండా గడ్డి పేరుకు పోవడం జరిగింది. తక్షణమే అధికారులు స్పందించి బోరు మరమ్మతు పనులను అందులో మొలిచినటువంటి గడ్డిని పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# విద్యా కమిషన్ సూచనలపై టిపియుఎస్ ఆందోళన

బోధన్ : మార్చి 21 జన సంఘర్షణ




విద్యా కమిషన్-2026 సూచనలు ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని జిల్లా అధ్యక్షుడు నల్ల కిషన్ రెడ్డి అన్నారు. బోధన్‌లో టిపియుఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. కమిషన్ సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకూడదని డిమాండ్ చేశారు. అలాగే బడ్జెట్లో విద్యా రంగానికి 8.2% నిధులు కేటాయించడం నిరాశాజనకమన్నారు. మేనిఫెస్టో ప్రకారం 15% నిధులు కేటాయించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి డింగరి మధుసూదన్ పాల్గొన్నారు.

# హైవే మలుపులో వంగిన విద్యుత్ పోల్, ప్రమాదం ఉంది

బోధన్: మార్చి 21 జన సంఘర్షణ



బోధన్ సమీపంలో సాలూరా నుండి బోధన్ వెళ్లే హైవేలో అల్లె సాయన్న పెట్రోల్ పంపు వద్ద ఉన్న మూల మలుపులో విద్యుత్ పోల్ వంగి ఉండటం వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. పోల్ పక్కనే లోతైన గుంత ఉండటంతో, వేగంగా వచ్చే వాహనాలు నియంత్రణ తప్పితే పోల్కు ఢీకొనే లేదా గుంతలో పడే ప్రమాదం ఉంది. ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. సంబంధిత అధికారులు స్పందించి పోల్ను సరిచేయాలని, గుంతను పూడ్చాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# జానకంపేట్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

ఎడపల్లి: మార్చ్ 21 ( జన సంఘర్షణ )



రంజాన్ పండగ పర్వదినాన్ని ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పండగ సందర్భంగా ఆయా గ్రామాలలో గల ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జానకంపెట్ గ్రామ శివారు లో గల ఈద్గా వద్ద మజీద్ కమిటీ సదర్ సయ్యిద్ అంజద్, నయాబ్ సదర్ సయ్యద్ అష్రఫ్, క్యాషియర్ అస్లాం ఖాన్, గ్రామ సర్పంచ్ భర్త రాధా కిషన్ గౌడ్, ఉపసర్పంచ్ నీలం కృష్ణ, తాహర్ లు మీడియా తో మాట్లాడుతూ... గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొనడం ఎంతో సంతోషకర విషయమని అన్నారు. ప్రార్థనల అనంతరం జానకంపెట్ గ్రామశివారులో గల ఈద్గా వద్దకు చేరుకున్న గ్రామ పెద్దలు ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో హిందూ, ముస్లిం పండగలను కుల మత భేదాలకు అతీతంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని వక్తలు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులు

బాసర, మార్చ్21 (జన సంఘర్షణ)



అసెంబ్లీలో బాసర ట్రిపుల్ ఐటి సమస్యలపై ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడి నందుకు ట్రిపుల్ ఐటి విద్యార్థులు శాలు వాతో సన్మానించారు. శనివారం భైంసా లోని ఎమ్మెల్యే నివాసంలో వారు కలిశారు. అసెంబ్లీ సాక్షిగా తమ సమస్యలను విన్నవించి, ప్రభుత్వ దృష్టికి తెచ్చినందుకు వారు ధన్యవాదములు తెలిపారు.. ట్రిపుల్ ఐటి అభివృద్ధికి, తమ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే సేవలను ఎప్పటికి గుర్తించుకుంటామ్మన్నారు. విద్య అభివృద్ధికి పాటు పడుతూ పేద విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతున్న అయన తమకు ఎల్లవేళలా అండగా ఉండాలని ఆకాంక్షించారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు


ఖమ్మం కారేపల్లి ప్రతినిధి:( జన సంఘర్షణ )



పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కారేపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మున్నీరు పటేల్ గారిని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈద్గా వద్దకు వెళ్లి నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటించి రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముస్లిం పెద్దల స్వగృహాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలుసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాంప్రదాయమైన సేమ్యా పాయసం సేవిస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతి రావు మాట్లాడుతూ..రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అల్లా కరుణ మన అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## భార్య మరణం తట్టుకోలేక ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్య

కరీంనగర్/మార్చ్ 21/(జన సంఘర్షణ/)



కరీంనగర్ జిల్లా టూ టౌన్ ఎస్సై చంద్రశేఖర్ తన అత్తింటిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. సరిగ్గా ఐదు రోజుల క్రితమే ఆయన భార్య దివ్య కూడా ఆత్మహత్య చేసుకున్నారు. భార్య మరణంతో మనస్తాపానికి గురై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఒకే కుటుంబంలో ఇద్దరు ఆత్మహత్య చేసుకోవడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి...

## భక్తి శ్రద్ధలతో జరుపుకున్న రంజాన్ పండుగ

రామకుప్పం మార్చ్ 21 ( జన సంఘర్షణ)



మండలంలోని మైనార్టీలు శనివారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గత నెల రోజులుగా ఉపవాసంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అత్యంత భక్తిశ్రద్ధలతో నెలరోజులపాటు ఉపవాసం నిర్వహించారు. అనంతరం రంజాన్ పండుగను రామ్ కుప్పంలోని వివిధ మసీదుల నుండి ప్రార్థనలను నిర్వహించిన అనంతరం గ్రామంలో ర్యాలీగా నిర్వహించి ఈద్గా వద్దకు చేరుకున్నారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలతో ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు జరుపుకున్నారు. ఈ పండుగను మండల కేంద్రమైన రామ్ కుప్పం తో పాటు జర్నీ పల్లి , గొట్టిమాకులపల్లి, బల్ల సింగ సముద్రం, పెంచనబళ్ళ, రాజుపేట తోపాటు పలు గ్రామాల్లోని ఈద్గా వద్ద ప్రార్థనలను నిర్వహించారు.

## ముస్లిం సోదరులకు స్వీట్లు పంపిణీ చేసిన సీఐ హనుమంతప్ప

కార్వేటి నగరం మార్చి 21 ( జన సంఘర్షణ):




శాంతి భద్రతల పరిరక్షణతో పాటు స్నేహపూర్వక పోలీసింగ్ ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడమే ముఖ్య ధ్యేయంగా చిత్తూరు జిల్లా పోలీసులు పని చేస్తున్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా బందోబస్తు విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, ముస్లిం సోదరులకు పూలు, చాక్లెట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన కార్వేటినగరం పోలీస్ ఇన్స్పెక్టర్ హనుమంతప్ప. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కార్వేటినగరం పోలీస్ స్టేషన్ పరిధిలో, సీఐ హనుమంతప్ప, ఎస్సై తేజస్విని ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది స్థానిక మసీదును సందర్శించి బందోబస్తు విధులను కట్టుదిట్టంగా, సమర్థవంతంగా నిర్వహించారు. భద్రత కల్పించడం మాత్రమే కాకుండా, సమాజంతో మమేకమవ్వడం పోలీసుల ప్రధాన బాధ్యత అని మరోసారి చాటుతూ, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముధోల్ నియోజకవర్గానికి 70 కోట్ల నిధుల మంజూరు

- సి సి. రోడ్లు, డ్రైనేజీకి 17 కోట్ల నిధులు
- గ్రామ సర్పంచ్ లకు, నాయకులకు ఒకే సారి ప్రొసీడింగ్స్ అందజేత
- వివరాలు వెల్లడించిన పవార్ రామరావ్ పటేల్

భైంసా, మార్చ్21 (జన సంఘర్షణ)



ముధోల్ నియోజకవర్గంలో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు తన కోటాలో 70 కోట్ల నిధులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. శనివారం బైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో నియోజకవర్గం లోని ఆయా గ్రామాల సర్పంచులకు కుంటాల 20 లక్షలు, బుజ్జార్ 45 లక్షలు, మలేగం 22 లక్షలు, కరెగాం 6 లక్షలు , కనకపుర్ 12 లక్షలు, సుంక్లీ 9 లక్షలు సీసీ రోడ్డు, పొలం బాటలో 15 లక్షలు, కిస్టాపుర్ 19 లక్షలు, ఓలా 5 లక్షలు, చింతల బోరి 1కోటి , దేగం 15 లక్షలు, మంజీరి 12 లక్షలు, అంతర్ని 5 లక్షలు ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి 17 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. పొలం బాట ద్వారా 8 కోట్ల రూపాయల నిధులు, మహిళా సమైక్య భవనాలు, గ్రామపంచాయతీ భవనాలకు, అంగన్వాడి భవనాలకు 45 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడితే సమస్యల పరిష్కారం అవుతుం దన్నారు. సర్పంచులు అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. అదేవిధంగా పలుమార్లు సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇస్తామని ఈసారి బడ్జెట్లో తెలియజేయడం శుభ సూచకమన్నారు. 28ప్యాకేజీ పనులు పూర్తయితే నియోజకవర్గంలో 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గత సంవత్సరం గ్రామాల అభివృద్ధికి 100 కోట్ల రూపాయల నిధులు తేవడం జరిగిందని, ఈసారి 70 కోట్ల నిధులు వెచ్చించామన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, సర్పంచుల సంఘం అధ్యక్షులు పండితరావు పటేల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని సర్పంచుల సంఘం తరపున కృతజ్ఞతలు చెబుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ పండగ సందర్భంగా విందులో పాల్గొన్న మాజీ డిసిసిబి అధ్యక్షుడు పోచారం భాస్కర్ రెడ్డి

కోటగిరి/ మార్చి 21 /(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని కోటగిరి గ్రామంలో శనివారం రోజున రంజాన్ పండగ సందర్భంగా జుబేర్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద రాజకీయ నాయకులకు పత్రిక విలేకరులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా మాజీ డి సి సి బి అధ్యక్షుడు పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొని ముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాయక్వాడ్ హనుమంతు, మాజీ ఏఎంసి చైర్మన్ గంగాధర్, కోటగిరి స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్, మండల అధ్యక్షుడు ఎజాజ్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ,మాజీ ఎంపిపి గంధపు పవన్, కోటగిరి మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, శివరాజ్ పటేల్ ,ఉమ్మడి మండలం సర్పంచులు. ఉప సర్పంచ్‌లు తదితర రాజకీయ నాయకులు ఉమ్మడి మండల పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవంలో భాగంగా మెగా స్పోర్ట్స్ ఫెస్టివల్ 2026 బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన...ఎం.పీ డా.కె.లక్ష్మణ్

హైదరాబాద్ సిటీబ్యూరో /మార్చ్ 21(జనసంఘర్షణ )




భారతీయ జనతా పార్టీ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం మెగా స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో భాగంగా అక్షర స్ఫూర్తి ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2026 పోటీలకు ముఖ్య అతిథులుగా ఓబీసీ మొర్చ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎం.పీ.డా కే.లక్ష్మణ్ విచ్చేసి పోటీలను ప్రారంభించారు. వారితో పాటు గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్, ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొన్నారు. శనివారం గాంధీనగర్ డివిజన్ ఘంటసాల శ్రీనివాస్ జీహెచ్ఎంసి గాంధీనగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న, సాయి చంద్, శ్రీకాంత్, దామోదర్, ఎం.ఉమేష్, కోవా రాహుల్, మద్దూరి శివాజీ, సాయి కుమార్, జ్ఞానేశ్వర్, నీరజ్, ప్రశాంత్, శేషికాంత తదితరులు పాల్గొన్నారు.

# కోడి చర్ల మంజీరా నదిలో ఆగని అక్రమ ఇసుక దందా

- సంబంధిత శాఖ అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు
- రాత్రి అయితే చాలు మంజీరా నదిలో ఇసుక దొంగలు

పోతంగల్/మార్చ్21/(జన సంఘర్షణ)



గత వానకాలం సీజన్లో భారీ వర్షాలు కురిసినప్పటికీ వాటిని కాపాడుకోలేకపోవడంతో, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు రోజు రోజుకు అడుగంటి పోతున్నాయి .దీనికి అంతటి కారణం నదుల్లో, వాగుల్లో, పచ్చని గుట్టలు, మాయం కావడంతో భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటి పోతున్నాయి. దీనివల్ల బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్న అన్నదాత కష్టాల పాలవుతున్నారు. కానీ ఇసుక దొంగలు, మొరం దొంగలు కోట్లు సంపదలకు ఎగబడుతున్నారు. కళ్ళముందే ప్రకృతిని విచ్ఛిన్నం చేస్తున్నారు ,ఫలితం తెలంగాణ రాష్ట్రం ఎడారిగా మారిపోయే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా నిజాంసాగర్ మొదలుకొని బోధన్ సాలూర, సుంకిని వరకు ఇసుక దొంగలు మంజీరా నదిలో పడి అక్రమ ఇసుక దందాకు తెరలేపారు. నిజామాబాద్ జిల్లా కోడిచెర్ల మంజీరా నది నుంచి అర్ధరాత్రి అయితే చాలు తెల్లవారు జామున వరకు ట్రాక్టర్లలో తరలిస్తూ అక్రమ సంపాదనకు ఎగబడుతున్నారు. సిర్పూర్, మద్నూర్, డోంగ్లి, గ్రామాలకు చెందిన 30 ట్రాక్టర్లకు పైగా రాత్రిపూట అక్రమ ఇసుక దందా కొనసాగిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు ముడుపులకు రుచి మరిగి అక్రమ ఇసుక దందా కు ప్రత్యక్షంగా సహకరిస్తున్నారు. కళ్ళ ముందే ప్రకృతి విచిన్నమవుతుంటే దీనిని అడ్డుకట్ట వేయాల్సిన పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, అటవీశాఖ, గనుల శాఖ, ఆర్టీవో శాఖ నిద్ర మత్తు వదలడం లేదు. రాత్రి అయితే చాలు మంజీరా నదిలో ఇసుక దొంగలు చొరబడి దర్జాగా పోలీస్ స్టేషన్ ముందు నుంచి ట్రాక్టర్లలో ఇసుక తరలించకపోతున్నారు. కోడిచెర్ల మంజీరా నది నుంచి సిర్పూర్ మీదుగా మద్నూర్, మహారాష్ట్ర, కర్ణాటక, జూకల్ ప్రాంతాలకు అక్రమంగా ఇసుక తరలిపోకుండా బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సిర్పూర్ వద్ద చెక్పోస్ట్ ఏర్పాటు చేసినప్పటికీ, అక్కడ ఇప్పటివరకు అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో, సబ్ కలెక్టర్పై అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు భయపడి సిర్పూర్ వద్ద చెక్పోస్ట్ ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మద్నూర్, జూకల్, మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు తరలించడానికి ఈ కొడిచెర్ల మంజీర నది అనుకూలంగా ఉండడంతో ఇసుక దొంగలు ఈ ప్రాంతాన్ని ఎంచుకొని, ఇంతమంది అధికార పార్టీ నాయకుల అండదండలతో మంజీరా నదిలో పెట్రేగిపోతున్నారు. దీనికి అడ్డుకట్ట వెలసిన సంబంధిత శాఖ అధికారులు కాసులకు కక్కుర్తి పడుతున్నారు. కొన్నిచోట్ల ఏకంగా పోలీస్ స్టేషన్ బాసులే ఇసుక దందాకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాన్స్వాడ, బోధన్, జూకల్ నియోజకవర్గంలో పనిచేసే కొంతమంది తాసిల్దార్లకు ముడుపులు అందించి భారీగా అక్రమ ఇసుక దందా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు కాసులకు కక్కుర్తి పడకుండా ప్రకృతిని విచ్ఛిన్నం చేసే మాఫియా పై ఉక్కు పాదం వెయ్యాలంటూ ప్రజలు కోరుతున్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినికి ఆర్థిక సహాయం

కార్వేటినగరం మార్చి 21 ( జన సంఘర్షణ)



కార్వేటి నగరం మండలం కత్తిరి పల్లి 1983-84 సంవత్సరంలో చదివిన పదవ తరగతి పూర్వ విద్యార్థి ఉష అనారోగ్యంతో బాధపడుతుండగా వారితో కూడా చదివిన పూర్వ విద్యార్థులు కలిసి వారి కుటుంబానికి 20,116 ఆర్థిక సహాయాన్ని అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఉష సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారులపై కక్ష కట్టిన కూటమి ప్రభుత్వం

◆ **మాజీమంత్రి కాకాణి**




నెల్లూరు జిల్లా- జనసంఘర్షణ: నెల్లూరులోని తన నివాసంలో మీడియా ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. నెల్లూరు జిల్లాలో మత్స్యకారుల బోట్లు దొంగతనంగా తరలించి పంపి వేయడం పట్ల అడిగిన ప్రశ్నలకు స్పందించిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు “డా” కాకాణి గోవర్ధన్ రెడ్డి. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె హార్బర్, తీర ప్రాంత మత్స్యకారుల విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండి పడ్డ మాజీ మంత్రి కాకాణి. లోకేష్ వ్యాపార లావాదేవీల కోసం తమిళ మత్స్యకారుల బోట్లను ఒదిలిపెట్టాలి అని ఆదేశించాడు. బీదా సోదరులు కొంతమంది స్థానికులను లోబరుచుకుని పోలీసుల సమక్షంలో ఈ కుట్ర అమలు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆంధ్ర సముద్ర తీర ప్రాంత మత్స్యకారులకు చంద్రబాబు, లోకేష్ తోరని ద్రోహం తలపెట్టారు. నేడు సముద్ర తీర ప్రాంతాల మత్స్యకార గ్రామాలు ఆగ్రహంతో ఊగిపోతున్నాయి. తమిళనాడు బోట్లను వదిలిపెట్టిన ఘటనలో కూటమి సర్కార్ పాత్ర స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఘటనకు సంబంధించి విడియో ఆధారాలు బయటకు వచ్చాయి. కూటమి నేతలు నిసిగ్గుగా మత్స్యకారులకు ద్రోహం తలపెట్టారు. కాకాణి కామెంట్స్: ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు మత్స్యకారుల సంక్షేమం కంటే ప్రైవేట్ సంస్థల ప్రయోజనాలే ముఖ్యమని తెలుస్తుంది. మత్స్యకారుల పొట్ట కొట్టి, కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. మంత్రి లోకేష్ పర్యటన సందర్భంగా ఇసకపాలెంలో ఉన్న నాలుగు మత్స్యకార బోట్లను అక్కడి నుండి పంపించి వేయాలని అధికారులను ఆదేశించడం దారుణం. స్థానిక మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీస్తూ మన జలాల్లోకి చొరబడిన తమిళనాడు బోట్లను మన మత్స్యకారులు ప్రాణాలకు తెగించి పట్టుకుంటే, వారికి మద్దతుగా నిలవాల్సిన ప్రభుత్వం ఆ బోట్లను తిరిగి పంపించి వేయడం దుర్మార్గం! గత వైయస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను సాగర్ డిఫెన్స్ అనే ప్రైవేట్ సంస్థకు అప్పగించేందుకు కుట్రలు జరుగుతున్నాయి, ఇది మత్స్యకారులకు తీరనిద్రోహం. లోకేష్ పర్యటనకు ముందే పోలీసులు (డీఎస్పీ, సీఐ స్థాయి అధికారులు) మత్స్యకారులను కలిసి బోట్లను తొలగించాలని ఒత్తిడి చేయడం ప్రభుత్వ అక్రమ పాలనకు అద్దం పడుతోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేశారు. కూటమి పాలనలో మత్స్యకారులకు జరుగుతున్న దాడులు, అన్యాయాలను చూస్తూ ఊరుకోబోము. ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యకారుల జీవితాలకు విలువ లేకుండా పోయింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయంలో మత్స్యకారులకు జగనన్న ఇచ్చిన హక్కులను కూటమి పాలకులు లాగేసుకుంటున్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుమారు 289 కోట్ల భారీ వ్యయంతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను నిర్మిస్తే, ఇప్పుడు అందులోని 30 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేయడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. జగనన్న మాకు ఇచ్చిన హక్కులను ఎలా లాగేసుకుంటారు?” అని ప్రశ్నిస్తున్న మత్స్యకారులను పోలీసుల ద్వారా నిర్బంధించి బెదిరిస్తున్నారు. కూటమి ప్రభుత్వ ఉదాసీనత వల్ల తీర ప్రాంతాల్లో మత్స్యకారులు భయానక పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తమిళనాడుకు చెందిన పెద్ద బోట్లు ఆంధ్రా జలాల్లోకి చొరబడి మన జాలర్ల వలలను తెంచేయడం, వేట సంపదను దోచుకుపోవడమే కాకుండా, మత్స్యకారులను అపహరించుకుపోయి చిత్రహింసలకు గురిచేస్తున్నారు. తమపై దాడులు జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో మత్స్యకారులు ప్రాణాలకు తెగించి నాలుగు తమిళ బోట్లను అడ్డుకుంటే, కూటమి ప్రభుత్వం వారికి గుణపాఠం చెప్పాల్సింది పోయి తమిళ జాలర్లకే సహకరించడం విడ్డూరంగా ఉంది. బోట్ల విషయమై ఇప్పటికే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాం, ఆయన ఆదేశాల మేరకు మత్స్యకారులకు పూర్తి స్థాయిలో అండగా ఉంటాం.

మత్స్యకారుల శ్రమను దోచుకుంటున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేస్తాం. నిన్న మేము జువ్వల దిన్నెకి వెళితే మేము పట్టుకున్న బోట్లను మా కళ్ళ ముందే ఎలా పంపిస్తారు?” అని పోలీసులను మత్స్యకారులు ప్రశ్నించి రోధించారు. మత్స్యకారుల ఉసురు, ఆవేదన, కూటమి ప్రభుత్వానికి తప్పక తగులుతుంది. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, మత్స్యకారుల పట్ల చూపుతున్న వివక్షను ప్రజలందరికీ వివరించి, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం. నెల్లూరు జిల్లా మత్స్యకారుల పక్షాన నిలబడి, వారి హక్కుల కోసం, అన్ని విధాల అండగా నిలుస్తామని మాజీమంత్రి, వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.

# గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందాం

◆ **మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి**




పూతలపట్టుమార్చి21 జన సంఘర్షణ: గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకునే బాధ్యత మనపై ఉందని పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రభాకర్ రెడ్డి స్వగ్రామం పూతలపట్టు నియోజకవర్గం తవణం పల్లె మండలం వెంగంపల్లె శనివారం స్వగ్రామంలో సీతారాముల స్వామి ఆలయ భూమి పూజలో చిత్తూరు ఎంపీ దగ్గుమల ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్ లతో కలసి పూజా కార్యక్రమాలు చేపట్టాడు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చూసుకోవాలని. ఎన్నికలైనా మరుసటి రోజు నుండి గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసుకోవాలన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజల ప్రభుత్వమేనని ప్రభుత్వం దగ్గర మనము గ్రామాల అభివృద్ధికి నిధులు తెచ్చి అభివృద్ధి చేసుకోవాలన్నారు. స్వగ్రామం వెంగంపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం అడిగిన వెంటనే కోటి పది లక్ష రూపాయలు నిధులు ఇవ్వడం దైవసంకల్పమని నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డికి, ఎంపీ, ఎమ్మెల్యేకి ఆయన కృతజ్ఞతలు తెలిపాడు. ప్రతి గ్రామంలోనూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి అంటూ వ్యాధులు రావని ప్రతి ఒక్కరు కలసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకొని పరిశుభ్రతను పాటించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే మురళి మోహన్ నేను తిరుపతిలో స్నేహితులమని నేను కలెక్టర్గా వెళ్లాను. ఆయన ఎమ్మెల్యేగా మన పూతలపట్టుకు రావడం ఎంతో శుభ పరిణయం అని తెలిపాడు. ఈ భూమి పూజ కార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యదర్శి సునీల్ యాదవ్, ఏఎంసి చైర్మన్ భాస్కర్ నాయుడు, మాజీ కార్యదర్శి కోదండ యాదవ్, కన్వీనర్ వెంకటేశ్వర చౌదరి, మాజీ కన్వీనర్లు వేణుగోపాల్ నాయుడు, దిలీప్ యాదవ్ , క్లస్టర్ కన్వీనర్లు మోహన్ నాయుడు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రాంతాల ప్రగతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

◆ **స్వచ్ఛాంధ్ర సాధనే ఏపీ సీఎం చంద్రబాబు లక్ష్యం**
◆ **చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్**
◆ **తవణంపల్లి మండలంలో పలు అభివృద్ధి, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు**

పూతలపట్టు/తవణంపల్లె మార్చి 21జన సంఘర్షణ: పల్లె ప్రాంతాల ప్రగతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ఉద్ఘాటించారు. స్వచ్ఛాంధ్ర సాధనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, సీఎం కృషిని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తి, ఆయనప్రోత్సాహంతో పూతలపట్టు నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామని ఎంపీ, ఎమ్మెల్యేలు తెలియజేశారు. పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలంలో శనివారం నిర్వహించిన పలు అభివృద్ధి పనులు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్ పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్లతో కలిసి, ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలతో మమేకమవుతూ కూటమి ప్రభుత్వ సంకల్పాన్ని స్థానిక ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగారు. తవణంపల్లెకు చేరుకున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్కు మండలం తెలుగు దేశం పార్టీ మండలాధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి నేతృత్వంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సాదర స్వాగతం పలికారు. అడుగడుగునా కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు. తవణంపల్లి మండలంలోని కొండ్రాజు కాలువ గ్రామ పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్వర్గీయ నందమూరి తారకరామారావు కాంస్యం విగ్రహాన్ని పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నక్కల ప్రభాకర్ రెడ్డి చొరవతో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన..కోటి పదిలక్షల రూపాయల వ్యయంతో వెంగంపల్లిలో నిర్మించి తలపెట్టిన శ్రీరాముల వారి ఆలయం నూతన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంగంపల్లిలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనం వద్దకు చేరుకుని.., ఆధునిక హంగులతో నిర్మించిన ఆ బిల్డింగ్ను పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన గోవిందరెడ్డిపల్లికి చేరుకున్న ఎంపీ ఎమ్మెల్యేలు..ఆ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా అక్కడే ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ను కూడా ప్రారంభించి, తాగునీటిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.





# కుప్పంలో ఘనంగా రంజాన్ వేడుకలు

◆ **ప్రార్థనల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.**



కుప్పం,మార్చ్ 21 జన సంఘర్షణ: నియోజకవర్గ కేంద్రమైన కుప్పంలో ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలను నిర్వహించుకున్నారు. శనివారం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుప్పంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మునిరత్నం, సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. కొత్తపేటలోని మసీదు నుండి ఈద్గాకు తరలి వెళ్లిన ముస్లిం సోదరులు. రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో చేసుకుంటున్న ముస్లిం సోదరులు. ఈ సందర్భంగా కొత్తపేట పెద్ద మజీద్ ముత్వలి, ఈద్గా పెద్దలు నజీర్, హజరత్ మతీన్‌లు మాట్లాడుతూ..ప్రపంచంలోని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ పండుగలో తెలుగుదేశం పార్టీ నాయకులు జాకీర్, ఆన్సర్, సర్దార్, దామోదర్ నాయుడు, ఉమాపతి, రాజగోపాల్, వెంకటేష్, సాంబశివం, సుబ్రమణి, ఉదయ్ కుమార్ నాయుడు, గౌని వారి శ్రీనివాసులు, ఆర్.ఆర్ రవి, బిఎంకె రవి, ఆర్ శ్రీనివాసులు, డి షణ్ముగం, కేఎం వేణుగోపాల్, సోమశేఖర్, సత్యేంద్ర శేఖర్, గోపీనాథ్, శ్యామ్, కన్నన్, అప్పు మహేష్, పదవులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.


# ప్రభుత్వం ఉన్నా లేకపోయినా ఆదుకుంటాం

సదుం మార్చి 21జన సంఘర్షణ:



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉన్నా లేకపోయినా తాము ప్రజలను ఆదుకుంటామని పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఎర్రతివారిపల్లెలోని ఆయన ఇంటి వద్ద కంభంవారి పల్లి, చింతపర్తివారిపల్లి, గాండ్లపల్లి, కురవపల్లి, గాండ్లపల్లి మాలపల్లి, మాదిగపల్లిలకు చెందిన చింతపర్తివారిపల్లి సాగునీటి ప్రాజక్ట్ ముంపునకు సంబంధించి భూములు కోల్పోయిన రైతులు ఆయనను కలిశారు. గత వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు ఇక్కడ ప్రాజెక్టు నిర్మించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందలేదు. ఈ క్రమంలో ప్రభుత్వం మారిపోవడంతో రైతులు మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డిని, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డిని కలిసి తమకు నష్ట పరిహారం వచ్చేలా చూడాలని కోరారు. దీనిపై వారు స్పందించి కోర్టు ద్వారా నష్టపరిహారం వచ్చేలా కృషి చేశారు. దీంతో రెండు రోజుల క్రితం రైతులకు నష్టపరహారం బ్యాంకులలో జమ అయ్యింది. ఇంకా కొంతమందికి జమ అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. దీనితో ఆయా గ్రామాల రైతులందరూ ఆయనకు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, వైస్ ఎంపీపీ ధనంజయ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివారెడ్డి, బాలచంద్రారెడ్డి, రాజారెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, దినకర రెడ్డి, రమణారెడ్డి,సురేష్ కుమార్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రిటైర్డ్ టీచర్ చంద్రారెడ్డి, సికె భాస్కర్ రెడ్డి, దుర్గాప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, అన్నా రెడ్డి, మహేంద్ర, శ్రీనివాసులు, సుధాకర్, రమేష్, భాస్కర తదితరులు పాల్గొన్నారు.

# టి.సి. రాజన్ జీవితం ఆదర్శనీయం



పలమనేరు, మార్చి 21 జన సంఘర్షణ: స్వాతంత్ర్య సమర యోధుడు, శతాధిక వయస్కుడు, పలమనేరు మాజీ శాసన సభ్యులు టి.సి. రాజన్ మరణం పట్ల పలమనేరు పరిరక్షణ సమితి (పి.పి.ఎస్.) తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పి.పి.ఎస్. అధ్యక్షులు టి.ఎల్. నరసింహులు, ఏపీ ఎన్‌జీజీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు, పి.పి.ఎస్. కార్యదర్శి నారాయణ, కార్యవర్గ సభ్యులు కలిసి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ.. దేశ సేవ చేయడానికి అవకాశం భగవంతుడు కొద్ది మందికే ఇస్తాడని, అలాంటి అదృష్టవంతుల్లో మన పలమనేరు వాసి టి.సి. రాజన్ ఒకరని అన్నారు. వందేళ్లకు పైగా ఆరోగ్యంగా జీవించడం ఆయన క్రమశిక్షణతో కూడిన జీవన విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయకుమార్ రెడ్డి, పొన్నుడి, వెంకట్, రామచంద్ర, శ్రీపురం సీతారామయ్య, వీరభద్ర గౌడు, దొరస్వామి, విజయకుమార్, రెడ్డప్ప, సురేంద్ర, వెంకటేశ్వర్లు, శేఖర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ :**
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్,రామాంతపూర్ ప్రాంతాల్లోని పలువురు ముస్లిం కుటుంబాలను స్వయంగా సందర్శించి, వారి ఆనందాల్లో భాగస్వాములయ్యారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాఫిక్, అలాగే ఉప్పల్ ప్రాంతానికి చెందిన రియాజ్, మక్దూం తదితర ముస్లిం స్నేహితుల గృహాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన పరమేశ్వర్ రెడ్డి, ఈ పవిత్ర మాసం సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ ప్రేమ, సేవా భావం, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో కలిసి జీవించడం ద్వారా సమాజంలో శాంతి, సౌహార్దత నెలకొంటుందని, ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.

# ముస్లిం సోదర సోదరీమణులతో రంజాన్ ఆనందాలు పంచుకున్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ :**



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలో ముస్లిం సోదర సోదరీమణులతో కలిసి ఆనందాలను పంచుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మల్లాపూర్ ప్రాంతానికి చెందిన జమీలా బేగం జానీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఫసీదుద్దీన్, చెర్లపల్లి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సర్ఫరాజ్ తదితరుల గృహాలను సందర్శించి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, దాతృత్వం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మతభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, ఐక్యతతో జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, ఐశ్వర్యాలను నింపాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదర సోదరీమణులతో కలసి వారి ఆనందాల్లో భాగస్వాములు కావడం ఎంతో సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాలు మరింత బలపడతాయని తెలిపారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రంజాన్ సందర్భంగా ముస్లిం కుటుంబాలను కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**-ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే...**

**-ప్రేమ,సహనం సందేశం వెల్లువ**



**ఉప్పల్ :**
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ముస్లిం సోదర సోదరీమణుల ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పవిత్ర ఈద్–ఉల్–ఫితర్ పండుగను పురస్కరిస్తూ, ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ, కరుణ మరియు సహనం ప్రకాశించాలి అని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమాజంలో ఐక్యత మరియు సోదరభావం పెంపొందించడానికి ఈ పండుగలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పండుగలో పాల్గొన్న ప్రజలు, ముఖ్యంగా ముస్లిం సోదరులు, ఆయన సందర్శన మరియు శుభాకాంక్షలందించిన నిబద్ధతకు హర్షం వ్యక్తం చేశారు.

# సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా రంజాన్ పండుగ....

**-ఘనంగా చీరల పంపిణీ కాంగ్రెస్ నేతలు**



**ఉప్పల్ :**
పవిత్ర రంజాన్ పండుగ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పర్వదినమని మాజీ మున్సిపల్ చైర్మన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల శివారెడ్డి,దుబ్బ నరసింహారెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని శనివారం యూత్ కాంగ్రెస్ నేత షేక్ మదర్ వలి మున్నా ఆధ్వర్యంలో పేదలకు చీరలు, దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, భిన్న మతాల మధ్య సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యమని, ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకమని పేర్కొన్నారు. పేదల పట్ల మానవతా దృక్పథంతో సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. స్వర్గీయ షేక్ బుడేసాహేబ్ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన కుమారుడు షేక్ మదర్ వలి చేస్తున్న సేవలను నాయకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా షేక్ మదర్ వలి మాట్లాడుతూ, తన తండ్రి ప్రారంభించిన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సమాజంలో ఎవరూ వెనుకబడకుండా ఉండాలనే లక్ష్యంతో పేదలకు చీరలు, పంచెలు, ఇతర దుస్తులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మందికి పైగా చీరలు, జాకెట్లు, ఇతర దుస్తులు పంపిణీ చేయగా, అనంతరం అన్నదానం కూడా నిర్వహించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ చీరల పంపిణీ కార్యక్రమం సమాజంలో మానవతా విలువల ను,పరస్పర సహకారాన్ని మరింత బలపరిచే దిశగా ఒక మంచి సందేశాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, తెలకల మోహన్ రెడ్డి, బూర్గుల రమేష్ గౌడ్, వేణుగౌడ్, సుధాకర్ శెట్టి, జయకృష్ణ, దర్శనం వినోద్, బజారు మురళి గౌడ్, చర్ల సుధాకర్ రెడ్డి, ఆలగడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అవసరార్థులకు సేవ- పూర్వజన్మ సుకృతం

**అభినందన సభలో జిల్లా లయన్స్ గవర్నర్ డాక్టర్ ఆర్య**

**ఆర్య దంపతులకు ఘనంగా సత్కారం**



**హనుమకొండ :**
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సుమారు 80 లయన్స్ క్లబ్లు ద్వారా ప్రతినిత్యం కనీసం లక్ష రూపాయలకు పైగా అవసరార్థులకు వ్యయం చేస్తున్నట్లు 320ట జిల్లా లయన్స్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య చెప్పారు. లయన్స్ ద్వారా సమాజంలో నిరుపేదలకు సేవ చేయడం తన పూర్వజన్మ సుకృతం అని ఆయన అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ థౌజెండ్ పిల్లర్స్ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఒక ప్రైవేటు వేడుకల మందిరంలో శుక్రవారం రాత్రి నేత్రపర్వంగా జరిగిన కార్యక్రమంలో లయన్స్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, డాక్టర్ రాజేశ్వరి, దంపతులను ఘనంగా సత్కరించారు. డిజి హానరింగ్ చైర్మన్ జూలూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా గవర్నర్ గా గడిచిన తొమ్మిది నెలల కాలంలో సంతృప్తికరంగా సేవలు చేశానన్నారు. 8 నూతన క్లబ్బుల ఆవిర్భావం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ వి డి జి నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఆర్య నాయకత్వంలో ఎల్సిఐఎఫ్ నిధుల ద్వారా నీట మునిగిన గ్రామీణ ప్రాంతాల వారికి పెద్ద ఎత్తున నిత్యావసర వస్తువులను అందజేశామన్నారు. వచ్చే లయన్ స్టిక్ సంవత్సరంలో డాక్టర్ ఆర్య సేవలు తనకు మార్గ దర్శనంగా ఉంటాయని చెప్పారు. ఎస్ వి డి జి పుట్ట హరికిషన్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు డాక్టర్ కే సుధాకర్ రెడ్డి, డాక్టర్ కే రాజేందర్ రెడ్డి, జాన్ బన్నీ, పొట్లపల్లి శ్రీనివాసరావు, లక్ష్మీ నరసింహారావు, ముచ్చ రాజిరెడ్డి, కన్నా పరుశరాములు, ఎన్ వెంకటేశ్వరరావు, కుందూరి వెంకట్ రెడ్డి, తదితర అనేకమంది లయన్ ప్రముఖులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని క్లబ్బుల సారధులు లయన్స్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య దంపతులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ థౌజెండ్ పిల్లర్స్ కు చెందిన అధ్యక్షుడు పరికిపండ్ల వేణు, కార్యదర్శి వైద్యం రాజగోపాల్, క్లబ్ నాయకులు పెండెం వేణుమాధవరావు, తిరునగరి నరేందర్, జనగామ అంజిరెడ్డి, దడిగల రమేష్, డాక్టర్ తాళ్లపల్లి సురేష్ గౌడ్, పాము శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, బొద్దున వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోచమ్మ ముత్యాలమ్మ దేవాలయంలో శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**-బిఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు**

**- భక్తి శ్రద్ధలతో కార్యక్రమం**



**ఉప్పల్ :**
మీర్పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్లో ఉన్న పోచమ్మ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ అభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చారు. ముఖ్య అతిథులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, సదానందం గుప్తా, సీహెచ్ రాజు, అలాగే ఆలయ కమిటీ సభ్యులు సముద్రాల కృష్ణమూర్తి, బ్రహ్మాచారి, తిమ్మారెడ్డి, రాజు, సురేష్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుక భక్తి వాతావరణంలో సాగి, ప్రాంత ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగించింది.

# ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ నేత



**కూకట్ పల్లి**
ఆల్విన్ కాలనీ శంశిగుడా ప్రాంతంలో గల ముస్లిం మైనారిటీ సోదరులను కలిసి ఈద్ ఉల్ పితర్ రంజాన్ ఈద్ ముబారక్ తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ సోదరులు వారి కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత పవిత్రంగా భావించే ఈ రంజాన్ నెల మొతం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్ష నిర్వహిస్తూ వారి అల్లను వేడుకోవడం జరుతుంది. ఈ శుభసందర్భంలో రంజాన్ నెల పూర్తి చేసుకొని ఒకరిని ఒకరు కలుసుకొని ఈద్ ముబారక్ చెప్పుకోవడం అనవహితి కనుక నేను పలువురి మైనారిటీ సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక
ఆదివారం
22 మార్చి 2026

## ఘనంగా శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కూకట్పల్లి జనసంఘర్షణ :**
వెంకటేశ్వర నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాపిరెడ్డి నగర్ నుండి మరియు ఇతర కాలనీవాసులు ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి శ్రీధర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఇట్టి కార్యక్రమానికి 121 డివిజన్ మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీధర్ రెడ్డిచే కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బంటు ప్రవీణ్ , కుమార్ యాదవ్, శేరిలింగంపల్లి మరియు కూకట్పల్లి నియోజక వర్గ డివిజన్ సీనియర్ నాయకులు, ఇతర కార్మిక సంఘాల సీనియర్ నాయకులు మీడియా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోదరభావానికి ప్రతీకగా రంజాన్

**-మండల అధ్యక్షుడు తట్టు నారాయణ**



**ప్రజా వారధి జనసంఘర్షణ :**
జహీరాబాద్ మండలంలో రంజాన్ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షుడు తట్టు నారాయణ ఆధ్వర్యంలో తంజీమ్, మోహియొద్దీన్, పర్వేజ్, సహీద్ తదితరుల నివాసాలకు వెళ్లి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రంజాన్ పండుగ సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలో శాంతి, ఐక్యత పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు భాస్కర్, సర్పంచులు మచ్చేందర్, రాథోడ్ భీంరావు, రాజు సత్వార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమీత్ కుమార్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు రాజా రమేష్, నియోజకవర్గ ఎస్టీ నాయకులు సంజు పవార్, మాజీ సర్పంచ్ విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్లో స్కూటీ దొంగ అరెస్ట్



**జహీరాబాద్ జనసంఘర్షణ :**
జహీరాబాద్ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద జరిగిన స్కూటీ దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుడు ఏర్పుల శ్రీనివాస్ను అరెస్ట్ చేసి, రూ.50 వేల విలువైన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని త్వరలోనే యజమానికి అప్పగిస్తామని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.

# రంజాన్ పండుగలో ప్రత్యేక ప్రార్థనలు

**రంజాన్ మాసం మానవతా విలువలకు ప్రతీక:ఎమ్మెల్యే**

**ప్రజా వారధి జనసంఘర్షణ**
జహీరాబాద్ పట్టణంలోని ఈద్గాహ్ వద్ద పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రముఖులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణ, నిష్ఠ, సహనం, దాతృత్వం



మరియు మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఉపవాస దీక్షల ద్వారా మనసు పవిత్రమవుతుందని, సమాజంలో పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వం పెంపొందుతుందని తెలిపారు. మత, వర్గ భేదాలను పక్కన పెట్టి ఐక్యంగా జీవించడం సమాజ అభివృద్ధికి అవసరమని స్పష్టం చేశారు. ఇటువంటి పండుగలు సమాజంలో ఐక్యతను బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, రంజాన్ సందేశం శాంతి, సహనం, సేవాభావం వంటి విలువలను అందరికీ తెలియజేస్తుం దని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ఈద్గాహ్ కమిటీ సభ్యులు, పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**ఉప్పల్ జనసంఘర్షణ :**
పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని చిల్కానగర్, బీరప్పగడ్డ డివిజన్లలో ముస్లిం సోదర సోదరీమణులకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిల్కానగర్ ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అల్తాఫ్, మహమ్మద్, సాజిద్, బాబా బాయ్, ఫారుక్, అక్రమ్, ఒబేద్, జహంగీర్, అసలం, మక్దూం సికందర్ తదితరుల గృహాలను సందర్శించి వారి ఆనందాల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ, నెలరోజుల ఉపవాస దీక్షలతో సాగిన రంజాన్ మాసం శాంతి, ప్రేమ, దయ, సౌభ్రాతృత్వ గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని తెలిపారు. తెలంగాణలో గంగా--జమునా తహజీబ్కు రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం గతంలో అమలైన పలు సంక్షేమ పథకాలు వారి జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. అలాగే ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. చిల్కానగర్, బీరప్పగడ్డ ప్రాంత ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కొకొండ జగన్, ముద్దం



శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, మహమూద్, శ్యామ్, బంటి గౌడ్, గడ్డ బాలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ముస్లిం సోదర సోదరీమణులతో కలసి ఈద్ శుభాకాంక్షలు తెలిపిన నాయకురాలు**

**ఉప్పల్ జనసంఘర్షణ**
ఉప్పల్ ప్రాంతంలోని దూదేకుల సంఘం కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులతో కలసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, రంజాన్ మాసం ఆత్మశుద్ధి, సహనం, సేవాభావానికి ప్రతీక అని తెలిపారు. ఈద్ పండుగ మనుషుల మధ్య కరుణ, ఉదారత, ఐక్యత వంటి విలువలను పెంపొందించే పర్వదినమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం, సమృద్ధి నెలకొని, సమాజంలో సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. అందరికీ ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని కోరుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

విలేకరులు కావలేను
తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
జన సంఘర్షణ దిన పత్రికలో పనిచేయుటకు
జిల్లాల వ్యాప్తంగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గల
వారికి ఆర్.సి. ఇంచార్జీలు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సహం కలిగిన యువతి,
యువకులు కావలేను. సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును



వివరాలకు సంప్రదించండి 63050 26524

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co